ఆతంకనిగ్రహ మాత్రలు

దేనికివినియోగపడునో మీకు తెలియునా?

వీర్యనష్టము, అకాలములోనే నీరసము, శరీర, మానసిక దౌర్బల్యము, నుండెదడ, ఆకలి లేకపోవుట, మలబద్ధకము, అజీర్ణము మున్నగు రోగములు నీమాత్రలు నిర్మూలించును.

పైన ఉదాహరించిన రోగములతో మీరు బాధపడుచున్నారా? అటులైన యీమాత్రలు సేవించి బాధనివారణచేసుకొనుడు. ఒకసారివాడి, సంతృప్తినొందుడు.

32 మాత్రల డబ్బీ ఖరీదు రు 1/1-

ఆతంకనిగ్రహ ఫార్మసీ,
26, బ్రాడ్వే, మదరాసు.

ఏజంట్లు:—శ్రీనివాస మెడికల్ హాల్స్, పార్కురోడ్డు, కెజవాడ. నీలం & కో., మైర్‌రోడ్డు, విశాఖపట్టణము. ఆర్. వి. యన్. శర్మ, రాజమహేంద్రవరము.

Kerala
SHAVING SOAP
IT'S COOL & SOOTHING
KERALA SOAP INSTITUTE, CALICUT.

పశువైద్య తరగతుల ట్రెయినింగు

గ్రామాలలోని రైతులంతా మేల్కొనాలి. పశువైద్యము నేర్చుకొనదలచినవారు అక్టోబరు 1-వ తేదీ నుంచి 30-వ తేదీ వరకు మా పశువైద్య కళాశాలలో ప్రాథమిక పశుచికిత్స ట్రెయినింగు నిచ్చుదుము గాన దరఖాస్తులు పంపుకొనవలెను. ప్రతి దరఖాస్తు రు॥ 5 లతో పంపుకొనవలెను. నూతన పశుచికిత్సలతో సలహాలతో నేర్పబడును. పరిశోధనకొరకు రెండురోజులు అరణ్యములకు పోవనిశ్చయించితిమి. కావలసిన నియమావళి పంపబడును. మా ఫార్మసీమందులు తెప్పించుకొనుడి.

అభినవసహదేవ శ్రీరాములుచౌదరి
ప్రిన్సిపాల్ - తెనాలి - గుంటూరుజిల్లా.

బోదవ్యాధికి

ఇంతవరకు సరియైన పరిష్కారములేనందున రోగులు నిరాశులై యున్నారు. తత్వమును బాగుచేసి, కుదుర్చు నొక నూతనవైద్యముచే ఈ వ్యాధిని పూర్తిగా కుదుర్చగలరుచున్నాము. ఇంతవరకు 5 సం॥లలోపు కేసులువాపు మిగులకుండ కుదుర్చబడినవి.

ఖండవల్లి రాజారావు,
శ్రీరమణవైద్యాలయము,
వేణుగోపాలస్వామివీధి, నిడదవోలు.

మనవి

కాగితము వగయిరాలకునూ, కొన్ని వస్తువులకునూ ధరలు విపరీతముగా పెరిగిపోవుటచే మాగ్రంథములకునూ, కొన్ని మందులకునూ 1-8-44 తేదీ నుండియు ధరలను అధికము చేయవలసివచ్చినదని సవినయముగ మనవి చేయుచున్నారము.

డా॥ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి & సన్సు,
రాజమండ్రి. (M. S. M. Ry.)

రు 4/- లకు గడియారం యితర వస్తువులు



పుష్పరాజ్ హెయిర్ ఆయిల్ 4 బుడ్డీలు రు 4/- పంపినవారికి పుచ్చితంగా ఒక మెడగొలుసు, 5 సం॥ల గ్యారంటీ జేబుగడియారం లేక చిన్నసైజు సాగదైన టిన్‌టాబుల్ క్లాక్సు, 1 టార్చిలైటు, 1 పేస్టుకేసు, 1 జేబుదువ్వెన, 1 అద్దం, 4 పద్దుగుండీలు, 1 రబ్బరుసంచి, 1 జేబుదువ్వెన, 1 సబ్బు, 1 పేస్టుపౌడర్, 1 కలము, 1 పెన్సిల్, 1 అత్తరుబుడ్డి ఇవ్వబడును. పార్శిలింగు పోస్టేజి 12 అ॥లు. కాబట్టి ఇంగ్లీషులో వ్రాయాలి.

UNIVERSAL WATCH CO,
103, Hari Ghosh Street, Calcutta.

నిజ్జోరము పట్టు
కార్నిస్
పగు మీసాలకి
ప్రియమైనదని
దాదా అండ్ కో., పి. టి. మద్రాసు.

[కథ]

కూలిజనం

ప్రా. వ.

ఈ వేళోరేపో కౌలు తెగుతుంది. తవ్వు ఇంకా పూర్తికాలేదు. కంట్రాక్టరు కోప్పడతాడు. ఇంకా చిన్నగుంట దగ్గర ఓపండ గజాలమేర కౌలవ తవ్వి గట్టు బాగుచెయ్యాలి. దొరికినంతమంది కూలీలను రాత్రి రాత్రిపోగుచేశాను. పరికాకపోతే కంట్రాక్టు డబ్బు ప్రభుత్వంవారు ఇవ్వరు.

ఎండివకాలవ నీటికోసం దాహంగా ఉంది. ఇరుగట్లనీ పరువుకొచ్చిన మామిడికాయలు గుత్తులుగా వేళ్లాడుతున్నాయి. అప్పుడే తెల్లవారినా, రాబోయే గాడుపు వేడిగా సూచనగా తగులుతోనే ఉంది. కౌలవ మధ్యని నీటిచెలమలో తప్పకను చూపుమేరలో నీళ్లులేవు. అయినా పెట్లు పచ్చగా ఉన్నాయి. కొంగనాబుల్లు [illegible] రంగా మూగ్గ పెట్టుని నిలిపోయి [illegible] పొద్దుకి తావు ఇస్తున్నాయి. పసుమటిగట్టుని ఉంది టిపరు.

నేను గట్టుమీద కూర్చుని నీరసంగా కూలివాళ్లని హెచ్చరిస్తున్నాను. కూలివాళ్లు ఎంతతొందర పెట్టినా మెల్లగానే పారలు వేసి తవ్వుతున్నారు. మెల్లగా తట్టలు నింపుతున్నారు. ఆడకూలీలు మెల్లగా తట్టలు నెత్తిమీద ఎత్తుకుని గట్టు తెగిపోయినచోట మట్టిపోస్తున్నారు. ఎండకొప్పగా, దాహంగా వృద్ధిపొందుతోంది. ప్రకృతి వేగం మందగించి పోతుంది ఆ ఎండలో. గాలికదలదు. అయినా ఆ ఎండలో భూమిపగిలి మళ్లీ సారవంతంగా అవుతుంది. ఎండభూమికి దాహాన్ని నేర్పుతుంది. నిస్సారమయిపోయిన భూమిలో మళ్లీ ప్రాణం పోస్తుంది. భూమి రాతోయే నీటిని తాగితాగి ఒకసంవత్సరం మళ్లీ పంట పండిస్తుంది.

కూలివాళ్ల నల్లటిదేహాలమీద చెమట నిగనిగ మెరుస్తోంది. వాళ్లకండలకి ఆతకి ఓ వింతమెరుపు నిచ్చింది. ఆడ మగ మెల్లగా కబుర్లు చెప్పుకుంటూ పనిచేస్తున్నారు. బొద్దుమీసాలపెద్దవాడు అందరిలోకి సోమరిపోతు. అతనిపేరు సత్తిరెడ్డి. కాని తెలివయిన వాడు. అతనికబుర్లలో పడి అంతా పని మరిచిపోతారు. పాపుగంట కొకసారి గున పంపాకుతుంటాడు. కాని బలమయినవాడు. పద్దెనిమిదేళ్ల వయసు పిల్ల అతనుతవ్విన మట్టి బెడ్డలు తట్టలో వేసుకుంది. ఒకక్షణం అతనినోటలు వింటూ నవ్వింది. తట్ట ఎత్తుకు వెళ్లిపోయింది. ఆమెపేరు రత్తి. తరవాత ముప్పయియేళ్ల పడుచువచ్చింది. తట్టకిందకి దించి అస్థ పొగపెట్టిన చుట్టనైకితీసి నవి రాల్చివేసింది. ఆమెపేరు చెల్లమ్మ.

"యెయ్యిపిల్లా! సూసుకు"అన్నాడు మీసాలపెద్ద.

"నువ్వుపాడు"అంది ఆమె, అతనినవ్వాడు. ఆమెకూడా నవ్వింది.

పొద్దుగుడుగుతోంది. కూలివాళ్ల సంభాషణ మెల్లని రోదలాగవినబడుతోంది. పద్దెనిమిదేళ్ల రత్తి కిచకిచనవ్వుతోంది. ఆమె మొగుడు వయ్యారంగా పుర్రలనపుగర్వంతో తవ్వుతున్నాడు. బూతుపాటలుపాడుతున్నాడు. దగ్గరగా వచ్చిన ఆడవాళ్లతో పరాచకాలాడుతున్నాడు. అతన్ని ముసలయ్య అంటారు. ఏభయిఏళ్ల గడ్డపుగుసిలిపద్దాలు, వాళ్ల ఉళ్లో మావుళ్లమ్మ మహాత్మ్య వర్ణిస్తున్నాడు.

ఎండగుడుగుతోంది. నేను కౌలగట్టుమీద నించిలేచి పక్కనే ఉన్నకరణంగారి ఇంటి అరుగుమీద కూర్చున్నాను. తాటాకు, చూరుకింద పెద్ద పరికంకెలసత్తి వేల్లాడుతోంది. పిరికలు పక్కని ఏటవాలుగావాలి గింజలు లింటున్నాయి. అరుగుమీద పక్కని ధాన్యపు పురి ఉంది. అరుగురెండో పక్కని తెరిపిగాఉంది. గోడలేదు. ఆపక్క నిచదునయిన కాళీస్థలం. భూమిలోంచి పొగలులేని ఎండలో కలిసిపోతున్నాయి. ఆమెల్లని ఎండకుకళ్లు బిగబిగమంటున్నాయి. అరుగుమీద చింతచెట్టుకింద ఆవుసగం నిద్రపోతో నిలబడి ఉంది. ముసిలిపద్దాలు చెపుతున్నాడు.

"సంబరం వాడు పోకుని బళిత్తాను మోట కట్టుంది. బర్కరేలకి తల తెగిపోవాలు. తప్పితే గంపమన్నమాట. నెత్తురంతా పెద్ద మూకుల్లో పడతారు. అమ్మోగుకాల్లా కాడెడతారు. బిడుల్లోస్లు తారాలేత్తారు. రత్తి రంతా సాకళ్లుసుకిసుట్టూ కాపలాకాత్తారు. తెల్లారికిపొద్దున్నే మూత్తారు. మూకుడంతా కాలీ అయిపోద్ది. అందులో ఆనవాళ్లుంటయి. నీటిసుక్కలుంటేపోనన్నమాట. నూలుపోసుంటే గుడ్డలు సవకన్నమాట. అంతారుజవుగా కనమద్ది."

వయసులో కుర్రవాడు నడ్డికుట్టినగుడ్డ విప్పినలకి చుట్టాడు. గోచీ సరిచేసుకున్నాడు. మీసాలమీద చుట్టగుట్టింది మళ్లీ తవ్వుతున్నాడు. పని అంతకంతకి పడిలెగ్గింది. ఎత్తినసుసపం మెల్లగా ఆయాసంగా పట్టుదప్పినేలలోకి దిగుతోంది. పొద్దు సరి పెత్తికి ఎక్కుతోంది. ఊళ్లో జనసంచారం లేదు. ఎండకి బెదిసి ఊరుగుడ్రపోతోంది. కాకులు బాహాంగా చెట్టుమీద నించిచట్టుమీదకి ఎగురుతున్నాయి. చిరాకి మీసాలవాడు గురగురంటూ మళ్లీ పైకి ఎత్తలేదు. అంతా పని ఆపారు. గట్టుభగం అయింది. అయింది. కౌలరాకుండా ఉండాలిగాని కూలాంకాలానికి పూర్తి అయిపోతుంది. సత్తిరెడ్డి గుంతిదగ్గర ఒక్క కడుక్కుంటున్నాడు. రత్తిదగ్గరకు వెళ్లి నీళ్లిమ్మంది. అలిసిపోవటంతో కళ్లుతీసి ఆమె ముఖంమీదికి చూచాడు.

"పద్దిపోడా" అందిరత్తి సరదాగా. రత్తిమొగుడు ముసలయ్య నుగ్రగా చూశాడు సత్తిరెడ్డి నూతినీళ్లు నోట్లో పోసుకున్నాడు. రత్తినిచ్చహాయంగా "అయ్యబొమ్మ!" అంటూ గాలరాసి తిప్పిపోయి ఏడిపించింది.

"పరిపేటి సెంజా" ముసలయ్య ఒకటే మాట అనగలిగాడు. అతనిముఖంమీద్లు ఆవేశంతో వశంతప్పి ఉన్నాయి. పద్దాలు పరుగాయిస్తో అన్నాడు. "ఏటబ్బాయ్! [illegible] యిస్తాబంతో [illegible] పోతో అన్నాడు, "పరసాలాడతింది సెంజ"

"నేదంకిబాబో! నేదంకి" అని దీనంగా కంగారుగా పగం ఏడుస్తూం అంది రత్తి.

"నోరుముయ్యి సెంకికానా! తోలుపొలిచేత్తాను" ముసలయ్య మళ్లీ విజృంభించబోయాడు. తక్కిన వాళ్లు పట్టున్నారు. సత్తిరెడ్డి బలంగా అతన్ని పట్టుకున్నాడు. అన్నాడు," ఏటబ్బా! అయిసుగు? కూంత పరాసకాలాడితేనే అంతకోపమా? పారుచ్చుకో! పారుచ్చుకో. సందలడిపోతింది. రండెబ్లా! రండి" అంతామళ్లీ పనిప్రారంభించారు. నాసుండెల్లో అదుటుపోలేదు. ఆమెను తరవాత ముసలయ్య ఏంచేస్తాడో నని.

గట్టుపూర్తి అయిపోయేసరికి పొద్దుకుంకిపోయింది. చెన్నెలకూడా వేడిగా వ్యాపిస్తోంది. గిన్నెల్లో మిగిలిన అన్నాలు మళ్లీ వాళ్లంతా తిన్నారు. నేను అనుమానంగా రత్తివేపు చూస్తున్నాను. కూలీల్లో ఒకడు వచ్చికొంతడబ్బు కావాలన్నాడు. నేను అనుమానిస్తో ఇచ్చాను.

కరణంగారింట్లో భోజనంచేసి నేను వారిచ్చిన మంచం ఒకటి అరుగుపక్కని కాళీస్థలంలో వాల్చాను. నడినెత్తిని చంద్రుడు నిలంగా చెన్నెలకాస్తున్నాడు. గాలికొంతకొంత చల్లబడుతోంది. కూలీలంతా ఎక్కడికో పోయారు. నేను ముసలయ్య రత్తి ఎల్లాగ సమాధానపడతారో నని ఆందోళనగా పడుకున్నాను. ముసలయ్య ముఖంలో నాగరకతకు లొంగని పశుత్వం అప్పుడుచూశాను. రత్తిలో అసహాయమయిన దైన్యం చూశాను. ఆరెండు ముఖాలూ నామనస్సులో నిలిచిపోయాయి.

కూలీలు గొడవగా వచ్చారు—ఆడమగ ఒకరినొకరుతోసుకుంటూ తిట్టుకుంటూ, నవ్వుకుంటూ, వాళ్లుతాగివచ్చారని గ్రహించాను. కౌలవగట్టుమీద అల్లరి చిల్లరగా పడిపోయారు. కొందరు తవ్విన కౌలవలో తలనుడ్డలు పరిచిపడుకున్నారు. ముసలయ్య తప్పతాగాడు. రత్తీబాగాతాగింది. ముసలయ్య పాటప్రారంభించాడు.

సింతకొమ్మలమీద సిరిబొమ్మ ఆడింది
పుంతలో ముసలమ్మ పురిటికెల్లిందే.
"పురిటికెల్లిందే"

చివరపల్లవి "పురిటికెల్లిందే" అంతా అంగుకున్నారు—తాగిన అపస్వరాలతో. పాటసాగింది.

సేతుల్నిపైకెత్తి యేలమెత్తేకాడ
కుర్రదానికి రైక పుర్రమన్నాదే"
"పుర్రమన్నాదే"

అక్కడినించి పాటదారి తెన్నులేకుండా నడిచింది. ఎవరికొచ్చింది వాళ్లుపాడారు. క్రమంగా గొంతుకలు పన్నగిల్లాయి. పాటలు ఆగిపోయాయి. నిద్రమత్తు ఆవరించింది.

నాకు కొంతమసగ్గా నిద్రపడుతోంది. కాని చల్లబడుతున్న చెన్నెలనాకింకాజ్ఞప్తిలో నించిపోలేదు. చటుకుని రెండు స్వయాపాలు ఏవో నకిచిపట్టాయింది. కళ్లుగిర్రుకదలకుండా చూశాను. నాకు పదిగజాలలో రెండుమూర్తులు బరళ్లమీద బరళ్లు తూలుతూ నడుస్తున్నాయి. ఒకరత్తి రెండవవాడు ముసలయ్య. ముసలయ్య రహస్యంగా మెల్లగా అన్నాడు.

"ఈయరుగుమీద తొంగుందామే?"

"ఈమెన్నిట్లోనే?" అంది మత్తుగా రత్తి.

"నడేశే" ఆమె నడుము అతను రెండు చేతులతోనూ పట్టుకున్నాడు. ఆమె తన్మయంగా వెనక్కి అతనిమీదికి వంగింది. ఆమెను మెల్లగా అతను అరుగుమీదికిచేర్చాడు. నేను వింతగా, ఆశ్చర్యంగా చూస్తున్నాను. కాని కదలకుండా పడుకున్నాను. అతని ఈర్ష్య, కోపం, అంతా ఏమయింది? నాకాప్రశ్న అర్థంకాలేదుకాని, నామనస్సులో అనంతమయిన సంతృప్తి, అనంతమయిన ప్రశాంతి నిండుకున్నాయి. లోకం ఉండలిసినట్టుగానే ఉంది! నడవలిసినట్టుగానే నడుస్తోంది! నాకర్థంకాకపోతే మట్టుకు నష్టమేముంది? నాకు క్రమంగా నిద్ర పట్టింది.

ఏదో కలకలంతో నాకు మెలకువ వచ్చింది. మంచంమీద కళ్లుమలుపుకుంటూ లేచి కూర్చున్నాను. కూలీలుపాడాలికి గట్టులూ పారలూ గట్టువిడజేస్తున్నారు. కౌలలో అడుగుసున్నగా నీటిలేకి చినింది. మనస్సు నిలిపోయినట్టయింది. చంద్రుడప్పుడే అస్తమించాడు. కూలీలు మళ్లీ నిద్రలో మునిగిపోయారు. అరుగుమీద చీళ్లలో ఏమీ కనబడలేదు. కాని నాకు మాత్రం నిద్రపట్టలేదు.

గ్రహస్థితి

రవి, బుధ, శుక్రులు (సింహం), కుజ శుక్రులు (కన్య) శని (ధనుస్సు), చంద్రుడు (మిథున, కటక, సింహములు). 10 కుజ చంద్ర (ఏకాంతస్థితి). 13 బుధశని (అతిగుడి శని మీటరాలు. 16 బుధ రుజుర్వక్రతం.

ధరలు

13-వతేది శని, సింహంలోని వక్రబుధుని వీక్షిస్తాడు. అంతవరకు వివిధమార్కెట్టులలో నిరుత్సాహం ప్రబలుతుంది. తరువాత మార్కెట్టుధరలలో నిలకడ కాన్పిస్తుంది.

పట్టు, వస్త్రి జారిల్లా, నూలు, వస్త్రాలు

ధరలు ప్రోత్సాహకరముకావు. నూలు [illegible]

నెంబరు [illegible]

11, 12, 13, 14లలో చలామణి ప్రోత్సాహకరము కాదు.

వాటాలు

చలామణి అస్థిరము.

ధాన్యములు - ఆహారవస్తువులు

పొట్టుధాన్యములు స్వల్పముగా తగ్గుతవి, నూనెలూ, (వేరుశనగ మొ.) నూనె పప్పులూ 14 వరకూ క్రమేణా తగ్గుతూనే యుంటవి. మసాలావస్తువులూ, పులుపు పదార్థాలూ నిలిచియుంటవి.

లగ్నఫలాలు

మేషం (అశ్విని, భరణి, కృత్తిక 1 పాదం)

ఈవారంలో 12 మధ్యాహ్నం నుంచీ కార్యక్రమానికి ఆటంకాలు కలుగుతవి. పరిష్కారాలూ ముఖ్యమైనవ్రాతలూ నూతనయత్నం 10,11 ల్లో మంచిఫలితం ఇవ్వకలవు. 13,14 సౌఖ్యభంగం. 15, 16ల్లో అభిప్రాయభేదాలూ, ఆశాంతీ, సమయంలో అనుకున్న సహాయం అందకపోవడం సూచిస్తుంది. ప్రయాణం మానండి. వృత్తి ఉద్యమ, నౌకరీల్లో మార్పు ఉండదు. 10. శుభవార్త.

వృషభం (కృత్తిక 2, 3, 4 పాదాలు రోహిణి) (మృగశిర 2 పాదాలు)

ఈవారంలో ఆర్థికపరిస్థితుల్లో కొంత అనుకూలత కాన్పించినా, వ్యాపారాదుల్లో అడగడుకూ సందేహాలు కలుగుతూయుంటవి. ఉద్యోగనౌకరీల్లో మార్పుయుండదు. ప్రయాణం సౌఖ్యంగా నడవదు. 13,14ల్లో ఇరుగుపొరుగుతో అభిప్రాయభేదాలు కలుగవచ్చు. ఉద్యోగవృత్తులు యథాతథంగా యుంటవి.

ధనుస్సు (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పాదం)

ఈవారంలో అంతా ముఖ్యంగా 11 తర్వాత మీఆరోగ్యవిషయమై మీరు ఎంత జాగ్రత్తవహిస్తే అంతమంచిది. మనస్తాపాన్ని తగ్గించే పరిస్థితులు ఏర్పడుతవి. ప్రయాణం 10, 11ల్లో తప్ప కూడదు. వ్యాపార, వృత్తుల్లో వారాంతంలో తగాదాలకూ సమజంలో అభిప్రాయ భేదాలకూ 15, 16 ల్లో వీలుంటుంది. పరిష్కారాలు వద్దు.

మకరం ఉత్తరాషాఢ శ్రవణం ణం, ధనిష్ఠ 1, 2, పాదాలు.

ఈవారంలో మీరు మీవృత్తి ఉద్యోగ చేయవద్దు. 14,15 మనోజునుప్ప శ్రమ.

వారఫలాలు

దైవజ్ఞులు శ్రీ రావినూతల ఆంజనేయులు

సెప్టెం. 10 వతే. మొ॥ 16 వతే. వరకు

[లగ్నఫలములను జన్మలగ్న, చంద్ర (గోచార) లగ్నముల ననుసరించి గ్రహించునది. దశాభుక్తుల ననుసరించి ఫలితములు మారనగును గాన పరమప్రమాణములుగ నెంచరాదు.]

వృశ్చికం (విశాఖ 4పాదం అనూరాధ, జ్యేష్ఠ)

ఈవారంలో 14 వరకూ పట్టుదలతో సాగించందే కార్యక్రమం అనుకున్నట్లు సాగదు. కుటుంబంలో కొన్ని పేచీలు కలిగే సూచనలున్నవి. ప్రయాణం. 14 తర్వాత [illegible] ఉద్యోగవృత్తులు యథాతథంగా యుంటవి.

ధనుస్సు (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పాదం)

ఈవారంలో అంతా ముఖ్యంగా 11 తర్వాత మీఆరోగ్యవిషయమై మీరు ఎంత జాగ్రత్తవహిస్తే అంతమంచిది. మనస్తాపాన్ని తగ్గించే పరిస్థితులు ఏర్పడుతవి. ప్రయాణం 10, 11ల్లో తప్ప కూడదు. వ్యాపార, వృత్తుల్లో వారాంతంలో తగాదాలకూ సమజంలో అభిప్రాయ భేదాలకూ 15, 16 ల్లో వీలుంటుంది. పరిష్కారాలు వద్దు.

మకరం ఉత్తరాషాఢ శ్రవణం ణం, ధనిష్ఠ 1, 2, పాదాలు.

ఈవారంలో మీరు మీవృత్తి ఉద్యోగ చేయవద్దు. 14,15 మనోజునుప్ప శ్రమ.

కుంభం (ధనిష్ఠ 3, 4 పాదాలు శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3 పాదాలు.

లగ్నాధిపతి వ్యయాధిపతియై యుండి పంచమంలో ధనాధిపతి యున్నాడు. ఈస్థితి ఆరోగ్యభంగాన్నీ లేక ఆర్థికవత్తిడినీ సూచిస్తుంది.

ఈవారంలో 12 [illegible] కార్యక్రమం [illegible] పరిష్కారాలూ, వ్రాతలూ, [illegible] నికి 13,14 తేదీలు జయప్రదం, మిత్రుల క్షేమసమాచారాలు తెలుస్తవి. ప్రయాణం వారాంతంలో శ్రమలో కూడియుంటుంది.

మీనం (పూర్వాభాద్ర, 4 పాదం ఉత్తరాభాద్ర, రేవతి)

ఈవారంలో కార్యక్రమం కొనసాగడం కష్టం. ఏపనిచేయడానికీ తోచదు. ప్రయాణం పరిష్కారాలూ, రాజీప్రయత్నాలూ కట్టివేయడం మంచిది. అల్పులద్వారా కొంత భయంకాని అవమానంకాని కలుగుతుందని సందేహిస్తారు. ఉద్యోగవ్యాపారాలు యథాతథంగా యుంటవి. సాహసించి ఏపనీ చేయవద్దు. 14,15 మనోజునుప్ప శ్రమ.

15-9-44 శుక్రవారం ఒకేసారి బ్రహ్మాండమైన విడుదల

★ స్టార్ ★ ఓరియంటల్ సరస్వతి
మద్రాసు. సేలం. బెజవాడ.

బాంబేటాకీస్ వారి

హమారి - బాత్

నటించినది

కథ: అత్యద్భుతమైనది
సంఘటనలు: కన్నులకు గట్టినవి
పాటలు: మృదుమధురము
నాట్యములు: మనోరంజకము

- దేవికారాణి
- జైరాజ్
- షా నవాజ్
- ముంతాజ్ ఆలి
- సూరయ్య

మైసూరు, చాముండి స్వామి థియేటరులో 3 వ వారంజరుగుచున్నది

NEELAMBAR KESHABLAL RASIKLAL BISHAYEE & Co.

నీలాంబర్ కేశవలాల్ రసిక్‌లాల్ బిషాయి అండ్ కో.,
225, హారిసన్ రోడ్, కలకత్తా.

సిల్కు ప్రింటు చీరలు, జాకెటుగుడ్డలు, నార్మడి బట్టలు, బాదామి రుమాళ్లు, ఓణీలు వగైరాల మాన్యుఫాక్చరర్లు.

మద్రాసుబ్రాంచి: రాజేంద్రలాల్ బిషాయి,
నెం. 8, గోడౌన్ వీధి, జి. టి., మదరాసు.

225, Harrison Rd, Calcutta.

Branch:- RAJENDRALAL BISHAYEE
8, Godown Sreet, Madras.

మధుమేహము, అతిమూత్రము
మూత్రపుచురుకు, మంట, శుక్లనష్టము, పొడిదగ్గు, రక్తహీనత, నోటిపూత మొదలగు మేహవ్యాధులను నిర్మూలించుటకు మా

శతపుత కృష్ణాభ్రక భస్మం

శ్రేష్ఠమని కొనియాడబడుచున్నది. గర్భిణులుకూడ వాడవచ్చును. అనుపానము. పత్యముమందులో తెలుపబడును. 20 దినములకు 1 డబ్బా రు. 4/-. పోస్టుఖర్చు 12 అ. ప్రత్యేకం.

చరకాశ్రమము, 92 పట్నంబజారు : : గుంటూరు.

ఏజంట్లు:-పార్వతీపురం(వి.జి.)డా॥ఎ.వి.బదనసలుగారు; కెడనందిపాడు; విజయ మెడికల్‌స్టోర్సు. లంగోలు: యూనియన్ మెడికల్ స్టోర్సు : : గొట్టిపాడు: శ్రీరామకోటేశ్వర మెడికల్ స్టోర్సు.

శతమూలికాదివేహ్యాముళ
లోహ భస్మసిందూరము

సమస్త సుఖవ్యాధులకు రాజౌషధము.
స్త్రీల ఋతుశూలలు, కుసుమరోగములను మాన్పును.
ఆంధ్ర దేశమంతటా మా బ్రాంచీలు కలవు.
శాస్త్రీయమైన 202 ఆయుర్వేదౌషధములు విక్రయమునకు దొరకును.

శ్రీ భుజంగరావైద్యశాల,
తాళ్లపేడు, తూర్పుగోదావరి.